మనం
మెదక్ సంగారెడ్డి సిద్దిపేట
బుధవారం | 18 | అక్టోబర్ | 2023 | పేజీలు : 8



## కలెక్టరేట్‌లో మీడియా సెంటర్ ఏర్పాటు

ప్రారంభించిన జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ ప్రశాంత్ జె పాటిల్



8 లో

- కాంగ్రెస్, బీజేపీ నేతల్లో టికెట్ టెన్షన్
- అభ్యర్థుల ప్రకటనలో జాప్యం
- సమీపిస్తున్న ఎన్నికలు
- ప్రచారంలో జోరు పెంచిన కారు
- హ్యాట్రిక్ గెలుపు దిశగా వొడితల

# ఇంకెన్నాళ్లీ ఎదురుచూపులు







హుస్నాబాద్,అక్టోబర్ 18,(మనం న్యూస్)... కాంగ్రెస్, బీజేపీ టికెట్ ఆశావహుల్లో టెన్షన్ నెలకొంది. అభ్యర్థుల ప్రకటనలో జాప్యం జరుగుతుండడంతో ఎదురు చూపులు తప్పడం లేదు. కాంగ్రెస్ తొలి జాబితాలో భాగంగా 52 మంది అభ్యర్థులను ప్రకటించగా..బీజేపీ మాత్రం అభ్యర్థుల ప్రకటనల మీనమేషాలు లెక్కిస్తూనే ఉంది. సమయం దగ్గర పడుతున్నా టికెట్ల పంచాయతీ తెగకపోవడంతో కాంగ్రెస్, బీజేపీ అభ్యర్థులకు పెద్ద మైనస్ అనే చెప్పాలి. చివరి నిమిషంలో ఎవరికి టికెట్ వస్తుందో...ఎవరు బరిలో ఉంటారో తెలియక క్యాడర్ అయోమయానికి గురువుతున్నది. హుస్నాబాద్ బీఆర్ఎస్ అభ్యర్థిగా సిట్టింగ్ ఎమ్మెల్యే వొడితల సతీశ్‌కుమార్‌కు హుస్నాబాద్‌లో నిర్వహించిన ప్రజా ఆశీర్వాద సభలో ప్రజల ముంగిటనే సీఎం కేసీఆర్ బీ-ఫారం అందజేసారు. సార్వత్రిక ఎన్నికలు సమీపిస్తున్న వేళ అన్ని పార్టీలు ఈ సారి ఎలాగైనా విజయం సాధించాలని పక్కా ప్రణాళికతో ముందుకు వెళుతున్నాయి. బీఆర్ఎస్ ఇప్పటికే అభ్యర్థులను ప్రకటించడమే కాకుండా బీ-ఫారాలు కూడా పంపిణీ చేసి ముందంజలో ఉన్నది. కాంగ్రెస్ తొలి జాబితాలో భాగంగా 52 మంది అభ్యర్థులను ప్రకటించిన విషయం తెలిసిందే. కానీ మిగతా 2లో..

## నేటి నుండి సిటీ పోలీస్ యాక్ట్ అమలు



### పోలీస్ కమీషనర్ శ్వేత

సిద్దిపేట అర్బన్, అక్టోబర్ 18, మనం న్యూస్ః సిద్దిపేట పోలీస్ కమీషనరేట్ పరిధిలో నేటి నుండి సిటీ పోలీస్ యాక్ట్ అమలులో ఉంటుందని సిద్దిపేట సిపి శ్వేత తెలిపారు. బుధవారం ఆమె మాట్లాడుతూ ఈనెల 19వ తేదీ నుండి 26వ తేదీ వరకు పోలీస్ యాక్ట్ అమలులో ఉంటుందన్నారు. సిద్దిపేట పోలీస్ కమీషనరేట్ పరిధిలో ఎలాంటి ధర్నాలు, ర్యాలీలు, రాస్తారోకోలు, సభలు, సమావేశాలు నిర్వహించకూడదన్నారు. అవసరమైతే ముందుగా పోలీసుల అనుమతి తీసుకోవాలని సూచించారు. శాంతిభద్రతల పరిరక్షణకు నిరంతరం శ్రమిస్తున్న పోలీసులకు అన్ని వర్గాల ప్రజలు తమ సహాయ సహకారాలు అందించాలన్నారు.

## ఐదవ రోజు సాగిన బతుకమ్మ సంబరాలు

ప్రత్యేకంగా అట్ల బతుకమ్మ ఉత్సవాలు

8 లో



# ఇంకెన్నాళ్లీ ఎదురుచూపులు

మొదటి పేజీ తరువాయి..

బీజేపీ మాత్రం ఇంకా అభ్యర్థుల ప్రకటన విషయంలో మీనమేషాలు లెక్కిస్తూనే ఉంది.

### ఎవరి కోసం ఈ నిరీక్షణ....

బీఆర్ఎస్ నుండి ఈసారి కూడా ప్రస్తుత సిట్టింగ్ ఎమ్మెల్యే వొడితల సతీశ్‌కు మార్‌కే ఖరారు అయ్యి, తొలి ఎన్నికల ప్రచార సభను కేసీఆర్‌కు సెంటిమెంట్ అయిన హుస్నాబాద్ నుండి సమరశంఖం పూరించారు. ఈ సమయంలోనే అదే సభలో ప్రజల మధ్యలో ఎమ్మెల్యే వొడితల సతీశ్‌కుమార్‌కు కేసీఆర్ బీ-ఫారం అందజేసారు. ఇక కాంగ్రెస్ నుండి కరీంనగర్ మాజీ ఎంపీ పొన్నం ప్రభాకర్ గౌడ్, హుస్నాబాద్ మాజీ ఎమ్మెల్యే అల్గిరెడ్డి ప్రవీణ్‌రెడ్డిలిద్దరూ పోటీ పడుతున్నారు. ఇక బీజేపీ నుండి ముగ్గురు నాయకులు ఎమ్మెల్యే టికెట్ కోసం రాష్ట్ర మాజీ హౌజ్‌ఫెడ్ చైర్మన్ బొమ్మ శ్రీరాం చక్రవర్తి, మంజులారెడ్డి, జన్నపురెడ్డి సురేందర్‌రెడ్డిలు పోటీ పడుతున్నారు. అయితే ఎవరికి టికెట్ వస్తుంది. ఎవరికి రాదో తెలియని అయోమయం నెలకొంది. అధిష్టానం నుండి టికెట్ కేటాయింపుకు సంబంధించి ఎలాంటి సంకేతాలు కూడా లేవు. దీంతో అందరూ స్థబ్దుగా ఉండిపోయారు. కాంగ్రెస్‌లో మాత్రం ఒక్క పొన్నం ప్రభాకర్ గౌడ్ ఏదో ఒక కార్యక్రమంతో జనాల్లో ఉంటున్నారు.

### హుస్నాబాద్ పైనే అందరి దృష్టి...........

సీఎం కేసీఆర్‌కు లక్ష్మీ నియోజకవర్గమైన హుస్నాబాద్ పైనే అందరి దృష్టి కేంద్రీకృతమైంది. తొలి ఎన్నికల ప్రచార సభను హుస్నాబాద్ నుండే ప్రారంభించడమే కాకుండా హుస్నాబాద్ గెలుపు బీఆర్ఎస్‌కు నాంది కావాలని కేసీఆర్ పిలుపునిచ్చారు. రాష్ట్రంలోనే మూడు జిల్లాల కేంద్ర బిందువైన హుస్నాబాద్ నియోజకవర్గం నుండి విజయం సాధించాలని అన్ని పార్టీలు ఉవ్విళ్లూరుతున్నాయి. ఇందులో భాగంగా చాలా కాలంగా కాంగ్రెస్, బీజేపీ పార్టీల నుండి టికెట్ ఆశిస్తున్న అభ్యర్థులు ఏదో రకంగా ప్రజల్లో ఉండేందుకు ప్రయత్నిస్తున్నారు. కానీ మూడడుగులు ముందుకు ఏడు అడుగులు వెనక్కి అన్న రీతిలో వారి ఎన్నికల శైలి సాగుతూ వస్తుంది. ప్రస్తుత ఎమ్మెల్యే, బీఆర్ఎస్ అభ్యర్థి వొడితల సతీశ్‌కుమార్‌ను ఢీ కొట్టేందుకు సరైన అభ్యర్థిని ఎన్నికల బరిలో నిలిపేందుకు కాంగ్రెస్, బీజేపీ తీవ్ర ప్రయత్నాలు చేస్తున్నాయి.

### కాంగ్రెస్ టికెట్ కోసం టెన్షన్ టెన్షన్.......

కాంగ్రెస్ పార్టీలో కరీంనగర్ మాజీ ఎంపీ పొన్నం ప్రభాకర్ గౌడ్ హుస్నాబాద్ నుండి ఎమ్మెల్యేగా పోటీ చేసేందుకు దరఖాస్తు చేసుకున్నప్పటి నుండి కాంగ్రెస్‌లో కొంత ఊపు కనిపిస్తున్నా తెరపైకి మాజీ ఎమ్మెల్యే అల్గిరెడ్డి ప్రవీణ్‌రెడ్డి పేరు వస్తుండటంతో టికెట్ ఎవరికి దక్కుతుందో తెలియని పరిస్థితి నెలకొంది. కాంగ్రెస్ టికెట్ ఆశిస్తున్న పొన్నం ప్రభాకర్ ప్రతి రోజు నియోజకవర్గంలో ఏదో ఒక మండలంలో మార్నింగ్ వాకింగ్ పేరిట ప్రజలను కలుస్తూ కాంగ్రెస్ మెనిఫెస్టో ఆరు గ్యారంటీల కార్డును ప్రజలకు అందజేసి వివరిస్తూ దగ్గర అవుతున్నారు. పొన్నం ప్రభాకర్‌కే టికెట్ వస్తుందన్న ప్రచారం ఊపందకుంది. టికెట్ వస్తే హుస్నాబాద్‌లో సోనియాగాంధీ రాహుల్ గాంధీ, ప్రియాంక గాంధీలలో ఏవరో ఒక్కరినైనా తీసుకువచ్చి భారీ సభను నిర్వహించేందుకు ప్రయత్నాలు జరుగుతున్నాయి.

### ప్రచారంలో బీఆర్ఎస్ ముందంజ................

హుస్నాబాద్ ఎమ్మెల్యే, బీఆర్ఎస్ అభ్యర్థి వొడితల సతీశ్‌కుమార్ ప్రచారంలో దూసుకుపోతున్నారు. ఇప్పటికే హుస్నాబాద్ నియోజకవర్గంలో ఇటీవల సీఎం కేసీఆర్‌తో ప్రజా ఆశీర్వాద సభ నిర్వహించి తన గెలుపు ఖాయమని నిరూపించుకున్నారు.

అంతకుముందు మంత్రులు కేటీఆర్, హరీశ్‌రావు, సత్యవతి రాథోడ్‌లతో బహిరంగ సభలు, రాష్ట్ర ప్రణాళిక సంఘం వైస్ చైర్మన్ బోయినపల్లి వినోద్ కుమార్‌తో దివ్యాంగుల ఆత్మీయ సమ్మేళనాన్ని నిర్వహించి అన్ని పార్టీల కంటే ప్రచారంలో ముందంజలో ఉన్నారు. ఎమ్మెల్యే సతీశ్ హ్యాట్రిక్ విజయానికి ప్రతిపక్షాలు అడ్డు నిలుస్తాయో లేదో చూడాలంటే మరికొన్ని రోజు వేచి చూడాల్సిందే.

# కంపుకొడుతున్న వెలికట్ల చౌరస్తా

## ప్రయాణికులు, బాటసారులకు తప్పని ఇక్కట్లు



కొండపాక, అక్టోబర్ 18, మనం న్యూస్ః రోజూ వందలాది మంది ప్రయాణిస్తూ బాటసారులకు కూడలిగా ఉన్న వెలికట్ల చౌరస్తా దుర్గంధంతో ప్రజలను, బాటసారులను ఉక్కిరిబిక్కిరి చేస్తుంది. మండల పరిధిలోని వెలికట్ల శివారు రాజీవ్ రహదారిని ఆనుకొని చేర్యాలకు వెళ్లే ప్రధాన మార్గం వెలికట్ల చౌరస్తా వద్ద డ్రైనేజీ నీళ్లు రోడ్డు పైకి రావడంతో భరించరాని దుర్గంధంతో ప్రజలు ఇక్కట్లు పడుతు న్నారు. గత కొన్ని సంవత్సరాల నుండి ఇదే పరిస్థితి కొనసాగుతుంది. గ్రామ పంచాయతీ సిబ్బంది ఇంటి యజమానితో కుమ్మక్కై చర్యలు తీసుకోవడం లేదని పలువురు ఆరోపించారు. గ్రామ పంచాయతీ సిబ్బందికి ఎన్నిసార్లు చెప్పినా పట్టించుకున్న పాపాన పోలేదన్నారు. నివాస స్థల యజమాని ఈ విషయాన్ని పట్టించుకోవడం లేదని పంచా యతీ సెక్రటరీ తెలిపారు. ఇంటి యజమానికి ఎన్నిసార్లు చెప్పినా వినడం లే దని వాపోయారు. త్వరలోనే సమస్యకు పరిష్కారం ఆలోచిస్తామన్నారు.

# ఎన్నికల నిబంధనలు ఉల్లంఘిస్తే చర్యలు తప్పవు

## ప్లైయింగ్ స్క్వాడ్ మల్లేశం



మిరుదొడ్డి, అక్టోబర్ 18, మనం న్యూస్ః ఎన్నికల నిబంధనలు ఉల్లంఘించిన వారిపై చర్యలు తీసుకోవడం జరుగుతుందని ప్లైయింగ్ స్క్వాడ్ మల్లేశం అన్నారు. బుధవారం మిరుదొడ్డి మండల కేంద్రంలో ప్లైయింగ్ స్క్వాడ్ మల్లేశం ఆధ్వర్యంలో వాహనాల తనిఖీ చేపట్టారు. రూ.50 వేల పై బడి ఎవరైనా డబ్బులు తీసుకువెళ్తే ఎన్నికల నియమావళి ప్రకారం డబ్బులు సీజ్ చేయడం జరుగుతుందన్నారు. అక్రమంగా మద్యం విక్రయాలు చేసినా గ్రామాల్లో బెల్టు షాపులు నిర్వహించినా వారిపై కేసు నమోదు చేయడం జరుగుతుందన్నారు. ఎవరైనా మద్యం, డబ్బుతోపాటు ఇతరత్రా వస్తువులను ప్రజలకు పంపిణీ చేస్తున్నట్లు తెలిస్తే అధికారులకు సమాచారం అందించాలన్నారు. ప్రతి ఒక్కరు ఎన్నికల నిబంధనలకు లోబడి ప్రశాంత వాతావరణంలో ఎన్నికలు జరిగేలా చూడాలన్నారు.



# బిఆర్ఎస్ మోసపూరిత మాటలు నమ్మవద్దు

## కాంగ్రెస్‌తోనే అన్ని వర్గాల సంక్షేమం

## పిసిసి సభ్యులు దరిపల్లి చంద్రం

సిద్దిపేట అర్బన్, అక్టోబర్ 18, మనం న్యూస్ః ఓట్లు దండుకునేందుకు వస్తున్న బిఆర్ఎస్ పార్టీ మోసపూరిత మాటలను నమ్మొద్దని పిసిసి సభ్యులు దరిపల్లి చంద్రం అన్నారు. బుధవారం సిద్దిపేట పట్టణంలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో గడప గడపకు ప్రచారం ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత సీఎం కేసీఆర్ కుటుంబం అభివృద్ధి చెందింది తప్ప ఏ ఒక్క వర్గానికి కూడా న్యాయం జరగలేదన్నారు. తొమ్మిదేళ్ల పాలనలో ప్రజల వద్దకు రాని సీఎం ఎన్నికలు ఉండడంతో ఓట్ల కోసం మళ్లీ మీ వద్దకు వస్తున్నారన్నారు. కాంగ్రెస్ పార్టీ ప్రకటించిన ఆరు గ్యారెంటీ పథకాలను సీఎం కేసీఆర్ కాపీ కొట్టారని మండిపడ్డారు. బిఆర్ఎస్ ప్రకటించిన మేనిఫెస్టో తొమ్మిదేళ్ల పాలనలో రాష్ట్ర ప్రజలకు ఎందుకు అందించలేదన్నారు. తెలంగాణ ప్రజలు బిఆర్ఎస్, బీజేపి పార్టీలను నమ్మే స్థితిలో లేరన్నారు. ఈ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడం ఖాయమన్నారు. ఈ కార్యక్రమంలో మజార్ మాలిక్, శ్రీనివాస్‌రెడ్డి, గ్యాదరి మధు, గయజుద్దీన్ ,రాకేష్ యాదవ్, రశీద్, రఘుపతి, అనిల్, నవాజ్, జనార్ధన్, స్వామి, చరణ్, రాకేష్ తదితరులు పాల్గొన్నారు.



# రాష్ట్ర మహిళా కమీషన్ ఛైర్‌పర్సన్‌కు నాయకుల సన్మానం



మిరుదొడ్డి, అక్టోబర్ 18, మనం న్యూస్ః రాష్ట్రంలో బిఆర్ఎస్ పార్టీ అధికారంలోకి రావడం ఖాయమని మెదక్ జిల్లా తెరాస పార్టీ కార్యదర్శి ర్యాకం శ్రీరాములు, అక్బర్ పేట భూంపల్లి మండల సీనియర్ నాయకులు కూతురి నర్సింలు అన్నారు. బుధవారం మంత్రి హరీష్‌రావు నివాసంలో రాష్ట్ర మహిళా కమీషన్ ఛైర్‌పర్సన్ సునీత లక్ష్మారెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసి శాలువాకప్పి సన్మానించారు. వారి వెంట అక్బర్‌పేట ఏసుతోపాటు తదితరులు పాల్గొన్నారు.

# ముచ్చటగా మూడవసారి కేసీఆర్ ముఖ్యమంత్రి కావాలి

## జనగామ నియోజకవర్గ బిఆర్ఎస్ అభ్యర్థి భారీ మెజార్టీతో గెలవాలి

## మల్లికార్జున స్వామి వారి గంగరేణి చెట్టుకు నాయకుల ముడుపు



కొమురవెల్లి, అక్టోబర్ 18, మనం న్యూస్ః కొమురవెల్లి మండల కేంద్రంలోని శ్రీ మల్లికార్జున స్వామి వారిని కొమురవెల్లి చేర్యాల, మద్దూరు, దూల్మిట్ట మండలాల బిఆర్ఎస్ యువజన విభాగం, విద్యార్థి విభాగం, సోషల్ మీడియా విభాగాల ఆధ్వర్యంలో మల్లన్నను దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. మూడవసారి కేసీఆర్ ముఖ్యమంత్రి కావాలని, జనగామ బిఆర్ఎస్ అభ్యర్థి పల్లా రాజేశ్వర్‌రెడ్డి భారీ మెజార్టీతో గెలవాలని కోరుకొని అనంతరం గంగరేణి చెట్టుకు ముడుపు కట్టారు. ఈ కార్యక్రమంలో నాలుగు మండలాల విద్యార్థి విభాగం సోషల్ మీడియా విభాగం, యువజన విభాగం సభ్యులు పాల్గొన్నారు.

# వైభవంగా సాగుతున్న దేవి శరన్నవరాత్రి ఉత్సవాలు

### రెండు మంటపాల వద్ద మహాన్నదానం

మిరుదొడ్డి, అక్టోబర్ 18, మనం న్యూస్: మిరుదొడ్డి మండల కేంద్రంలో శ్రీ దేవి శరన్నవరాత్రోత్సవ సమితి, హిందూ సేవా సమితి ఆధ్వర్యంలో నెలొకల్పిన అమ్మవారి పూజలు విఠల రాజపున్నయ్య శర్మ ఆధ్వర్యంలో అత్యంత అంగరంగవైభవంగా నిర్వహిస్తున్నారు. బుధవారం మిరుదొడ్డి గ్రామస్తులు కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి వ్యక్తిగత కార్యదర్శి దుబ్బరాజోళ్ల సంపత్ కుమార్, మండల విజయభాస్కర్‌రెడ్డి (హైదరాబాద్), కిరణ్ సాయినాథ్ (గుంటూరు) వారి సహకారంతో నూతన బస్టాండ్ వద్ద, శ్రీ సీతారామచంద్ర





స్వామి దేవాలయం వద్ద అన్నదాన కార్యక్రమానికి సహకరించారు. ఈ సందర్భంగా సేవా సమితి సభ్యులు మాట్లాడుతూ ప్రతి సంవత్సరంలాగే ఈ సంవత్సరం కూడా గ్రామం సుభిక్షంగా ఉండాలని, వర్షాలు బాగా కురిసి పంటలు సమృద్ధిగా పండాలని కోరుకుంటూ అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించడం జరుగుతుందన్నారు. ఉదయం, సాయంకాల వేళలో ప్రత్యేక



పూజ కార్యక్రమాలతోపాటు రాత్రి పూజానంతరం భజన కార్యక్రమాలతో పాటు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందన్నారు. అమ్మ దయ ఉంటే అన్నీ ఉన్నట్లే కాబట్టి సహకరిస్తున్న ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. సహకరించిన దాతలకు అమ్మవారి ఆశీస్సులు ఎల్లవేళలా ఉండాలని కోరుకున్నారు. ఈ కార్యక్రమంలో శ్రీ దేవి శరన్నవరాత్రోత్సవ సమితి సభ్యులు , హిందూ సేవా సమితి సభ్యులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

# పార్టీ అవకాశం ఇస్తే గెలుస్తా

### దుబ్బాక నియోజకవర్గ బీజేపీ నాయకులు నాయిని రాజగోపాల్

దౌల్తాబాద్, అక్టోబర్ 18, మనం న్యూస్: దుబ్బాక నియోజకవర్గంలో భారతీయ జనతా పార్టీ బి ఫామ్ అడిగిన తాను పార్టీ అవకాశం ఇస్తే పోటీ చేసి గెలుస్తానని చేగుంట మండలం పులిమామిడి కిష్టాపూర మాజీ సర్పంచ్, దుబ్బాక నియోజకవర్గ బీజేపీ నాయకులు నాయిని రాజగోపాల్ అన్నారు. బుధవారం దౌల్తాబాద్‌లోని ఓ ప్రైవేటు ఫంక్షన్ హాల్‌లో తన మిత్ర బృందంతో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. గత ఉప ఎన్నికల్లో బీజేపీ అభ్యర్థి గెలుపు కోసం తన శక్తివంచన లేకుండా కృషి చేశానని, ఇక్కడ మీ అందరి సహాయ సహకారాలతో దుబ్బాకలో బీజేపీ జెండా ఎగిరిందని, పార్టీ అవకాశం తనకు కాకుండా ఎవరికి బి ఫామ్ ఇచ్చినా కలిసికట్టుగా పని చేయాలన్నారు. తన అభిమానులు కొంతమంది స్వతంత్ర అభ్యర్థిగా పోటీ చేయాలని సూచించగా పార్టీ ఆదేశం మేరకు పని చేయాలని విజ్ఞప్తి చేశారు. పార్టీ తన అభ్యర్థిత్వాన్ని దృష్టిలో ఉంచుకొని తనను అధిష్టానం పిలుసుకుంటుందని ఆశాభావం వ్యక్తం చేశారు. మిత్రబృందం ఏ నిర్ణయ తీసుకున్నా మీ వెంటే ఉంటామనగా త్వరలో మరో సమావేశం నిర్వహించుకొని కార్యాచరణ ప్రకటించుకుందాని తన మిత్ర బృందానికి రాజ్‌గోపాల్ తెలిపారు. తనపై నమ్మకంతో ఇంతమంది అభిమానులు వచ్చినందుకు రుణపడి ఉంటానన్నారు. ఈకార్యక్రమంలో నియోజకవర్గ బీజేపీ నాయకులు సత్తు రాజిరెడ్డి, పిఎసిఎస్ డైరెక్టర్ సంజీవరెడ్డి,



రెడ్డిపల్లి చేగుంట మాజీ ఉప సర్పంచ్‌లు బోండ్ల నర్సిం, పులిమామిడి మాజీ సర్పంచ్ రత్నయ్య, రాయపోల్ మండల బీజేపీ నాయకులు గల్వ ఉపేందర్‌రెడ్డి, టి. నాయకులు గడ్డం వెంకట్, మధు, పెండల బిక్షపతి, ముత్యాల నర్సింగ్, మండల యువ నాయకులు ప్రవీణ్, ఆత్మీయులు, సీనియర్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



## అగ్రవర్ణ అనాథ పిల్లలకు రెసిడెన్షియల్ పాఠశాలల ఏర్పాటు హర్షణీయం

### చిట్యాల నర్సింలు

సిద్దిపేట రూరల్, అక్టోబర్ 18, మనం న్యూస్: బిఆర్ఎస్ ఎన్నికల మేనిఫెస్టోలో అగ్రవర్ణ పేద బిడ్డలకు, అనాథ పిల్లలకు నిజమైన విద్య అందించేందుకు నియోజకవర్గానికి ఒక రెసిడెన్షియల్ పాఠశాల ఏర్పాటు చేస్తామని సీఎం కేసీఆర్ చెప్పడాన్ని స్వాగతిస్తున్నామని గురుకుల పేరెంట్స్ అసోసియేషన్ సిద్దిపేట జిల్లా అధ్యక్షులు చిట్యాల నర్సింలు తెలిపారు. బుధవారం సిద్దిపేట ప్రెస్‌క్లబ్‌లో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ గురుకుల పాఠశాలలో 12వ తరగతి పూర్తి చేసిన విద్యార్థుల కోసం వాటిని డిగ్రీ కళాశాలలుగా అప్‌డేట్ చేస్తామని సీఎం ప్రకటించడం పేద విద్యార్థులకు మేలు జరుగు తుందన్నారు. ఉమ్మడి రాష్ట్రంలో 200 గురుకులాలు ఉంటే నేడు తెలంగాణలో వేయి గురుకులాలను రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేసిందని గుర్తు చేశారు. గురుకుల పాఠశాలల్లో చదివిన ఎంతో మంది విద్యార్థులు డాక్టర్లుగా, ఐఎఎస్, ఐపిఎస్‌లుగా ఎంపికయ్యారన్నారు. చాలా గురుకులాలు అద్దె భవనాల్లో కొనసాగుతున్నాయని, వాటిని శాశ్వత భవనాల్లోకి మార్చి విద్యార్థులకు అందుబాటులో క్రీడా ప్రాంగణాలను ఏర్పాటు చేయాలని కోరారు. ఈ సమావేశంలో టిజిపిఏ ప్రధాన కార్యదర్శి నాయకులు శ్రీరాంల వెంకటేశ్వర్లు, గౌరవ అధ్యక్షులు ఎలుక దేవయ్య, సానార్ది నర్సంగ్‌రావు, జాలిగామ నర్సింగ్‌రావు, కవిత, స్వరూప, లలిత, స్వప్న, ఎల్లయ్య, శ్రీనివాస్, బాబు,మహేందర్ పాల్గొన్నారు.

# బిఆర్ఎస్ పార్టీలోకి వలసలు

### పార్టీ కండువా కప్పి ఆహ్వానించిన ఎంపి కొత్త ప్రభాకర్‌రెడ్డి

దౌల్తాబాద్, అక్టోబర్ 18, మనం న్యూస్: తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అన్ని కులవృత్తులకు సంక్షేమ పథకాలు అమలు చేయడంతో బిఆర్ఎస్ పార్టీలకు వలసలు కొనసాగుతున్నాయని ఎంపి, దుబ్బాక బిఆర్ఎస్ అభ్యర్థి కొత్త ప్రభాకర్‌రెడ్డి అన్నారు. మండల పరిధిలోని ముబారస్‌పూర్ గ్రామంలో 40 మంది యువకులు ఎంపి, దుబ్బాక బిఆర్ఎస్ అభ్యర్థి కొత్త ప్రభాకర్‌రెడ్డి సమక్షంలో బిఆర్ఎస్‌లో చేరారు. ఈ సందర్భంగా వారికి గులాబీ కండువా కప్పి పార్టీలోకి





ఆహ్వానించారు. కాగా ఇందుప్రియాల్ గ్రామానికి చెదిన ఉప సర్పంచ్ మల్లేశం తన అనుచరులతో కలిసి బీజేపీ పార్టీకి రాజీనామా చేసి బిఆర్ఎస్‌లో చేరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం ఏర్పడ్డాక పట్టణాలకు ధీటుగా పల్లెలు అభివృద్ధి చెందాయన్నారు. బీజేపీ ఎమ్మెల్యే రఘునందన్‌రావు గెలిచి మూడేళ్లయినా ఏ ఒక్క అభివృద్ధి కూడా గ్రామాల్లో నోచుకోలేదన్నారు. సీఎం కేసీఆర్ ఎన్నికల్లో ఇచ్చిన మేనిఫెస్టో ప్రకారం గ్రామాలను అభివృద్ధి చేస్తూ మహిళలకు ఆసరా పింఛన్, బీడీ పింఛన్, రైతురుణమాఫీ, రైతుబంధు వంటివి ఇస్తున్న ఏకైక ప్రభుత్వం బిఆర్ఎస్ అని కొనియాడారు. కావున వచ్చే ఎన్నికల్లో దుబ్బాక నియోజకవర్గ ఎమ్మెల్యేగా బిఆర్ఎస్ అభ్యర్థి కొత్త ప్రభాకర్‌రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ముబారస్‌పూర్ సర్పంచ్ యాదగిరి, ఇందుప్రియాల్, ఎంపిటిసి వీరమ్మ మల్లేష్‌తోపాటు తదితరులు పాల్గొన్నారు.

### ఉరి వేసుకొని వ్యక్తి ఆత్మహత్య

కొండపాక, అక్టోబర్ 18, మనం న్యూస్: ఉరి వేసుకొని వ్యక్తి ఆత్మహత్యకు పాల్పడిన సంఘటన లకుడారం గ్రామంలో బుధవారం చోటు చేసుకుంది. కుకునూరుపల్లి మండలం లకుడారం గ్రామానికి చెందిన బొడిగె నర్సింలు (40) బుధవారం సాయంత్రం ఉరి వేసుకొని ఆత్మహత్యకు పాల్పడ్డాడు. కుటుంబ కలతచెంది జీవితంపై విరక్తితో ఇంట్లో ఎవరు లేని సమయంలో ఉరి



వేసుకొని ఆత్మహత్యకు పాల్పడ్డాడు. కుకునూరుపల్లి పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

# సమాజంలోని సమస్యలపై ఐక్యంగా పోరాడాలి

**-టియుడబ్ల్యూజే జిల్లా అధ్యక్షులు కల్వకుంట్ల కె. రంగాచారి**

**-తొగుట మండల కేంద్రంలో ప్రెస్‌క్లబ్ ప్రారంభోత్సవం**

తొగుట, అక్టోబర్ 18, మనం న్యూస్‌ః జర్నలిస్టులు సమాజంలోని సమస్యల పట్ల నిరంతరం పోరాడి ప్రజా క్షేత్రంలో ఉండాలని టియుడబ్ల్యూజే జిల్లా అధ్యక్షులు కల్వకుంట్ల కె. రంగాచారి సూచించారు. తొగుటలో బుధవారం తొగుట ప్రెస్‌క్లబ్ కార్యాలయాన్ని టియూడబ్ల్యూజే జిల్లా ప్రధాన కార్యదర్శి అరుణ్‌కుమార్, ఎలక్ట్రానిక్ మీడియా జిల్లా అధ్యక్షులు పెద్ది సుభాష్, ఉపాధ్యక్షులు నెల్లుట్ల రమణారావు, నాయిని సంజీవరెడ్డి, రంగదాంపల్లి శ్రీనివాస్‌లతో కలిసి రంగాచారి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తొగుట మండల కేంద్రంలో ప్రెస్‌క్లబ్ ఏర్పాటు చేయడం సంతోషించదగ్గ విషయమన్నారు. సంఘంలో జర్నలిస్టుల వృత్తి ఎంతో బాధ్యతతో కూడుకున్నదని, సమాజంలో జరుగుతున్న సంఘటనలపై స్పందించి ప్రజలకు చేరవేసే సమయంలో బాధ్యతతో వ్యవహరించాల్సిన అవసరం ఉందని, ఎన్నో కష్టాలకు ఓరుస్తూ జర్నలిస్టులు ప్రజాక్షేత్రంలో వార్తల సేకరణ కోసం నిరంతరం కృషి చేస్తున్నారని కొనియాడారు. టియుడబ్ల్యూజే సంఘం ఆద్వర్యంలో జర్నలిస్టుల సమస్యలను పరిష్కరించడానికి పోరాటాలు చేసి విజయం సాధించామని, సంఘం ఇచ్చే ఉద్యమాలకు జర్నలిస్టులు పూర్తి సహకారం అందిస్తున్నారన్నారు. అనంతరం టియుడబ్ల్యూజే సభ్యులను తొగుట ప్రెస్‌క్లబ్ తరుపున ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో తొగుట ప్రెస్‌క్లబ్ అధ్యక్షులు ఉల్లెంగల సాయికుమార్, ఉపాధ్యక్షులు అనిమొల్ల బాల్‌నర్సయ్య, ప్రధాన కార్యదర్శి చెరుకు నరేష్‌రెడ్డి, జాయింట్ సెక్రటరీ లింగాల మహేష్, కోశాధికారి జూపల్లి నర్సింలు, సభ్యులు అల్వాల కృష్ణ, నాగార్జున, షఫీ, లక్ష్మారెడ్డి, కరుణాకర్‌రెడ్డి, మల్లారెడ్డి, యాదగిరి మండల ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.









## మహాలక్ష్మి మాతగా భక్తులకు అమ్మవారి దర్శనం



మిరుదొడ్డి, అక్టోబర్ 18, మనం న్యూస్‌ః అక్బర్‌పేట భూంపల్లి మండల పరిధిలోని వీరారెడ్డిపల్లి గ్రామంలో నాలుగవ రోజు ఘనంగా దర్గామాత వద్ద హోమం నిర్వహించారు. బుధవారం అమ్మవు శ్రీ మహాలక్ష్మి అలంకరణలో భక్తులకు దర్శనభాగ్యం కల్పించారు. నిత్యం బ్రాహ్మణోత్తములచే అమ్మవారికి అభిషేకం చేయడం జరుగుతుందని నిర్వాహకులు తెలిపారు. ప్రతి రోజు ఉదయం 8:30 గంటలకు బ్రాహ్మణోత్తములు మనోహర్ శర్మ ఆధ్వర్యంలో అమ్మవారికి పూజలు కొనసాగుతున్నాయన్నారు. కావున భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని దుర్గామాత ఆశీస్సులు పొందాలని కోరుకుంటున్నామన్నారు.

## బీజేపి అధికారంలోకి రావడం ఖాయం

**నిజాంపేట జెడ్పిటిసి పంజా విజయ్‌కుమార్**



పాపన్నపేట, అక్టోబర్ 18, మనం న్యూస్‌ః వచ్చే నెలలో జరిగే ఎన్నికల్లో తెలంగాణ రాష్ట్రంలో బీజేపి అధికారంలోకి రావడం ఖాయమని నిజాంపేట జెడ్పిటిసి, బీజేపి నాయకులు పంజా విజయ్‌కుమార్ అన్నారు. బుధవారం పాపన్నపేట మండల పరిధిలోని రామతీర్థం శక్తి కేంద్రానికి ముఖ్య అతిథిగా హాజరై బూత్ కమిటీల వెరిఫికేషన్ పూర్తి చేశారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో పంజా విజయ్ కుమార్ మాట్లాడుతూ రాష్ట్రంలో బీజేపి అధికారంలోకి రావడం ఖాయమని, కాంగ్రెస్, బీఆర్ఎస్ రెండు ఒక్కటేనని ఆ రెండు పార్టీలకు ఓటు వేస్తే మెదక్ పది సంవత్సరాలు వెనక్కి వెళ్లడం ఖాయమన్నారు. అదేవిధంగా గ్రామ స్థాయిలో కార్యకర్తలంతా నిబద్ధతతో పని చేసి పార్టీని గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. అనంతరం శక్తి కేంద్రం ఇంచార్జ్ బొక్కల బాగేష్ పంజా విజయ్‌కుమార్‌ను శాలువాతో సత్కరించారు. కాగా రామతీర్థం, ముద్దాపురం, తిమ్మాయిపల్లి గ్రామాలను ఒక శక్తి కేంద్రంగా మండల అధ్యక్షులు వడ్ల సంతోష్‌చారి ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధికార ప్రతినిధి శ్రీనివాస్, వడ్ల అరుణ్‌కుమార్, పిట్ల ఏసు, ఏలియా తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా బతుకమ్మ సంబరాలు



పాపన్నపేట, అక్టోబర్ 18, మనం న్యూస్‌ః పాపన్నపేట మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో గురువారం బతుకమ్మ సంబరాలు ఘనంగా జరుపుకున్నారు. తీరొక్క పూవులను సేకరించిన విద్యార్థులు బతుకమ్మలను అందంగా అలంకరించారు. అధ్యాపకుల సాంప్రదాయ దుస్తులు, విద్యార్థులతో కలిసి ఉపాధ్యాయులు చేసిన కోలాటం నృత్యాలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. కళాశాల ప్రిన్సిపల్ నర్సింలు మాట్లాడుతూ తెలంగాణ ఆడపడుచుల గౌరవం ప్రతీక బతుకమ్మ పండుగ అని పండుగ విశిష్టత గురించి విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో కళాశాల సిబ్బంది , విద్యార్థులు పాల్గొన్నారు.

## కూష్మాండ దేవిగా ఏడుపాయల దుర్గామాత దర్శనం



పాపన్నపేట, అక్టోబర్ 18, మనం న్యూస్‌ః ప్రసిద్ధి చెందిన ఏడుపాయల శ్రీ వన దుర్గామాత నవరాత్రి ఉత్సవాల సందర్భంగా నాలుగవ రోజైన బుధవారం కూష్మాండ దేవి రూపంలో భక్తులకు దర్శనమిచ్చారు. ఆలయ అర్చకులు అమ్మవారిని ప్రత్యేకంగా అలంకరించి పూజలు నిర్వహించారు. దేవస్థానం ఛైర్మన్ సాతెల్లి బాలా గౌడ్, ఈఓ మోహన్‌రెడ్డి, ఆలయ అధికారులు, ధర్మకర్తలు భక్తులు పాల్గొన్నారు.

## మృతురాలి కుటుంబానికి ఆర్థిక సాయం



జగదేవ్‌పూర్, అక్టోబర్ 18, మనం న్యూస్‌ః జగదేవ్‌పూర్ మండల కేంద్రంలోని దోమ బాలమ్మ అనారోగ్యంతో మరణించారు. విషయం తెలుసుకున్న బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు పనుగట్ల శ్రీనివాస్ గౌడ్, జగదేవ్‌పూర బిఆర్ఎస్ అధ్యక్షులు బుద్ధ నాగరాజు బుధవారం మృతురాలి కుటుంబాన్ని పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు. పనుగట్ల శ్రీనివాస్ రూ.2 వేల బుద్ధ నాగరాజు, రూ. 3 వేల ఆర్థిక సహాయం అందజేశారు. అనంతరం వారు మాట్లాడుతూ నిరుపేద కుటుంబానికి చెందిన బాలమ్మ కుటుంబాన్ని ప్రభుత్వం తరుపున ఆదుకుంటామన్నారు. వారితోపాటు వార్డు సభ్యులు మచ్చ గణేష్, నాయకులు గడ్డం కనకయ్య, మచ్చ నర్సయ్య, డప్పు సాయికుమార్, తుర్కపల్లి అరుణ్ తదితరులు పాల్గొన్నారు.

## సామాజిక సేవకురాలిని కించపరిచిన వ్యక్తిని అరెస్ట్ చేయాలి

**డిబిఎఫ్ రాష్ట్ర కార్యదర్శి పులి కల్పన**

దౌల్తాబాద్, అక్టోబర్ 18, మనం న్యూస్‌ః సామాజిక ప్రజా సేవకురాలిపై సోషల్ మీడియాలో అసభ్యకరంగా కామెంట్ చేసిన బీజేపి కిసాన్‌మోర్చ జిల్లా ప్రధాన కార్యదర్శి కొత్తిండ్ల సత్యంను వెంటనే అరెస్ట్ చేసి కఠిన చర్యలు తీసుకోవాలని డిబిఎఫ్ రాష్ట్ర కార్యదర్శి పులి కల్పన డిమాండ్ చేశారు. బుధవారం దౌల్తాబాద్ ప్రెస్‌క్లబ్‌లో వారు మాట్లాడుతూ జిల్లా వ్యాప్తంగా నిరుపేద ప్రజలకు, అనాథ ఇపల్లలకు, పేదల కుటుంబాలకు నిత్యం సమాజ సేవ చేస్తూ పేదల కన్నీళ్లు తుడుస్తూ అండగా ఉండడమే సామాజిక సేవకురాలు చేసిన పాపమా అని ప్రశ్నించారు. తన వ్యక్తిగత ఫేస్‌బుక్‌లో తన ఫోటో పెట్టుకుంటే ఎవరికి ద్రోహం చేద్దామనుకుంటున్నారు... దేశానికా.. దేహానికా.. అంటూ కించపరచడం సిగ్గుచేటన్నారు. ఎన్నికల సమయంలో సంయమనం పాటించాల్సిందిఓయి కుల, మత విద్వేషాలను రెచ్చగొట్టడం తగదన్నారు. బీజేపి సంస్కృతి వ్యక్తిగతంగా మహిళలను అగౌరవపరచడమేనా అని ప్రశ్నించారు. సమాజ సేవకురాలి పట్ల అసభ్యకరంగా పోస్ట్ పెట్టిన సత్యంపై




వెంటనే కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో డిబిఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి బ్యాగరి వేణు సామాజిక ప్రజా సేవకురాలు, మహమ్మద్ సుల్తాన ఉమర్, మహమ్మద్ ఉమర్, రాయపోల్ మండల సదర్, యూసుఫ్, ముస్తాన్, అలీ, సాధక్, అఫ్జల్, కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా సంక్షేమ ప్రభుత్వాన్ని మరోసారి దీవించండి

**-మెదక్ ఎమ్మెల్యే పద్మా దేవేందర్‌రెడ్డి**



మెదక్, అక్టోబర్ 18, మనం న్యూస్: ప్రజా సంక్షేమం కోసం దేశంలోని ఏ రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టలేనన్ని పథకాలను రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిందని మెదక్ ఎమ్మెల్యే పద్మ దేవేందర్‌రెడ్డి అన్నారు. బుధవారం మండల కేంద్రమైన హవేలి ఘనపూర్‌కు చెందినకాంగ్రెస్, బీజేపి పార్టీల నాయకులు మెదక్ ఎమ్మెల్యే సమక్షంలో బిఆర్ఎస్‌లో చేరారు. వారికి ఎమ్మెల్యే పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గత 60 ఏళ్లలో జరగని విధంగా తొమ్మిదేళ్లలోనే రాష్ట్రం అన్నింటా అభివృద్ధి చెందిందన్నారు. నియోజకవర్గ అభివృద్ధే లక్ష్యంగా ముందుకు వెళ్తున్న తనకు మరోసారి అవకాశం కల్పించాలని కోరారు. బీజేపి మండల ఉపాధ్యక్షులు వడ్ల రామచందర్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, మాజీ ఆత్మ కమిటీ ఛైర్మన్ లక్ష్మీకాంతరెడ్డి, కాంగ్రెస్ నాయకులు మోహన్‌తో పాటు మరో 30 మంది బిఆర్ఎస్‌లో చేరారు. ఈ కార్యక్రమంలో మెదక్ మాజీ ఎమ్మెల్యే శశిధర్‌రెడ్డి, జెడ్పి వైస్ ఛైర్మన్ లావణ్యారెడ్డి, కౌన్సిలర్ మామిళ్ల ఆంజనేయులు, అంజా గౌడ్, శ్రీనివాస్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## నేడు మైనంపల్లి రోహిత్ రాక



పాపన్నపేట, అక్టోబర్ 18, మనం న్యూస్: కాంగ్రెస్ పార్టీ మెదక్ అసెంబ్లీ అభ్యర్థి మైనంపల్లి రోహిత్ రావు నేడు పాపన్నపేట మండలంలో ప్రచారం ప్రారంభించనున్నట్లు పార్టీ మండల అధ్యక్షులు గోవింద్ నాయక్ ఒక ప్రకటనలో తెలిపారు. ఉదయం 10 గంటలకు పొడిచన్‌పల్లిలో ప్రచారంలో పాల్గొంటారని, పార్టీ మండల నాయకులు, కార్యకర్తలు, ఎంఎస్ఎస్ఓ సభ్యులు హాజరు కావాలని కోరారు.

## నూతన షాప్ ఓపెనింగ్‌కు హాజరైన జెడ్పీటిసి

**ఘన స్వాగతం పలికిన సర్పంచ్ ఆంజనేయులు**



జిన్నారం, అక్టోబర్ 18, మనం న్యూస్: మండల పరిధజలోని ఊట్ల గ్రామంలో బిసిబంధు లక్ష రూపాయల ద్వారా వెంకటేశం నాయి కటింగ్ ఏర్పాటు చేశాడు. షాపు ప్రారంభోత్సవానికి ముఖ్య అతిథిగా జెడ్పీటిసి కుంచాల ప్రభాకర్ హాజరై రిబ్బన్ కట్ చేశారు. బిసిబంధు రావడం తనకెంతో సంతోషంగా ఉందన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే, జెడ్పీటిసి, సర్పంచ్‌లకు కృతజ్ఞతలు తెలుపుతున్నానన్నారు. వచ్చే ఎన్నికల్లో ఎమ్మెల్యే మహిపాల్‌రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించుకుంటామన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ పార్టీ అధ్యక్షులు కప్పెర మహేష్, మంగంపేట సర్పంచ్ నరేందర్, బొగురు శ్రీనివాస్ యాదయ్య పాల్గొన్నారు.

# సీఎం కేసీఆర్‌తోనే అభివృద్ధి సాధ్యం

**మెదక్ ఎంపి, దుబ్బాక బిఆర్ఎస్ అభ్యర్థి కొత్త ప్రభాకర్‌రెడ్డి**



తొగుట, అక్టోబర్ 18, మనం న్యూస్: దుబ్బాక అభివృద్ధి సీఎం కేసీఆర్ ఆధ్వర్యంలోని బిఆర్ఎస్ ప్రభుత్వంతోనే సాధ్యమవుతుందని మెదక్ ఎంపి, దుబ్బాక బిఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి కొత్త ప్రభాకర్ రెడ్డి పేర్కొన్నారు. మండలంలోని తుక్కాపూర్‌లో మాజీ ఏఎంసి ఛైర్మన్ గడీల అనిత లక్ష్మారెడ్డి నివాసంలో విలేకర్లతో మాట్లాడారు. దేశంలో ఎక్కడా లేని విధంగా నూతన పంచాయతీ రాజ్ చట్టం తీసుకువచ్చిన సీఎం కేసీఆర్ వాటికి నిధులు కేటాయించి వాటి బలోపేతానికి కృషి చేయడం జరిగిందన్నారు. సాగునీటి ప్రాజెక్టులు, మిషన కాకతీయ ద్వారా చెరువు కుంటలను అభివృద్ధి చేయడం జరిగిందన్నారు. సాగునీటి సౌకర్యం, 24 గంటల కరెంటు, రైతుబంధు, రైతుబీమా పథకాలతో గ్రామాల్లో పచ్చని పంట పొలాలతో ఆరోగ్యకరమైన వాతవరణం ఏర్పడిందన్నారు. సీఎం కేసీఆర్ చేపడుతున్న రైతు సంక్షేమ కార్యక్రమాలతో రైతుల ముఖంలో సంతోషం వెల్లివిరుస్తుందన్నారు. తెలంగాణలో మూడవసారి బిఆర్ఎస్ ప్రభుత్వం ఏర్పాటవడం ఖాయమని, దుబ్బాకలో బీజేపి, కాంగ్రెస్ పార్టీలకు ఓట్లు వేసినా చెత్తబుట్టలో వేసినట్లే అవుతుందన్నారు. అనంతరం కాన్గల్ సర్పంచ్ ఎం. ప్రేమలా చంద్రారెడ్డి మనుమడు సమృద్ధి రెడ్డి 21వ దినోత్సవంలో పాల్గొని ఆశీర్వదించారు. ఇటీవల విద్యుత్ షాక్‌కు గురై సిద్దిపేట సురక్ష ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న మాజీ వైస్ ఎంపిపి పుల్లగుర్ల ఎల్లారెడ్డిని ఎంపి పరామర్శించారు. మెరుగైన వైద్యం అందించాలని వైద్యులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు సోలిపేట సతీష్‌రెడ్డి, మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు జీడిపల్లి రాంరెడ్డి, వైస్ ఎంపిపి బాసిరెడ్డి శ్రీకాంత్‌రెడ్డి, ఏఎంసి ఛైర్మన్ దోమల కొమురయ్య, సర్పంచ్‌ల ఫోరం అధ్యక్షులు సిరినేని గోవర్ధన్‌రెడ్డి, రైతుబంధు అధ్యక్షులు బోధనం కనకయ్య, కో ఆప్షన్ సభ్యులు ఎండి. కలీమొద్దీన్, ఎంపిటిసిలు వేల్పుల స్వామి, కొమ్ము శరత్, మాజీ మండల పార్టీ అధ్యక్షులు కుంభాల శ్రీనివాస్‌తోపాటు తదితరులు పాల్గొన్నారు.





## కేంద్రం ఎస్సీ వర్గీకరణ బిల్లు ప్రవేశపెట్టాలి



గజ్వేల్, అక్టోబర్ 18, మనం న్యూస్: త్వరలో జరగనున్న శీతాకాల పార్లమెంట్ సమావేశాల్లో ఎస్సీ వర్గీకరణ బిల్లు ప్రవేశపెట్టి చట్టబద్ధత కల్పించాలని కేంద్రంలోని బీజేపి ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తూ నవంబర్ 7న హైదరాబాద్‌లో మాదిగల విశ్వరూప మహాసభ నిర్వహించడం జరుగుతుందని నాయకులు తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎంఆర్‌పిఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు మందకృష్ణ మాదిగ హాజరవుతారని, ఈ సభకు అందరూ హాజరై విజయవంతం చేయాలని కోరారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎస్సీ వర్గీకరణ విషయంలో మాదిగలను మోసం చేసిన అన్ని రాజకీయ పార్టీలను భూస్థాపితం చేస్తామని హెచ్చరించారు. ఎస్సీ కులాల్లో తీవ్రమైన అసమానతలు పెరిగి ఒక వర్గం వారే లాభం పొందుతున్నారని, రిజర్వేషన్‌లు అందని మాదిగ, మాదిగ ఉపకులాలు తీవ్రంగా నష్టపోతున్నారన్నారు. బీజేపి కేంద్ర ప్రభుత్వం తక్షణమే ఎస్సీ వర్గీకర బిల్లు పార్లమెంట్‌లో ప్రవేశపెట్టాలని డిమాండ్ చేశారు. ఈనెల 28న గజ్వేల్‌లో జరిగే జిల్లా సన్నాహక సదస్సుకు జిల్లా నుండి అధిక సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఇంచార్జ్ మల్లిగారి యాదగిరి, ఎంఆర్‌పిఎస్ జిల్లా అధ్యక్షులు ముంద్రాతి కృష్ణ మాదిగ, ఎంఎస్‌పి రాష్ట్ర నాయకులు మైస రాములు, ఎంఈఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చేబర్తి యాదగిరి, ఎఎస్ఎఫ్ జిల్లా సామ్రాట్ ప్రకాష్‌తోపాటు తదితరులు పాల్గొన్నారు.

## సామాజిక సేవకురాలికి ఇచ్చే గౌరవం ఇదేనా?

**డిబిఎఫ్ రాష్ట్ర కార్యదర్శి దాసరి ఏగొండ స్వామి**



గజ్వేల్, అక్టోబర్ 18, మనం న్యూస్: సామాజిక సేవకురాలిపై సోషల్ మీడియాలో అసభ్యకరంగా కామెంట్ చేసిన బీజేపి కిసాన్‌మోర్చ జిల్లా ప్రధాన కార్యదర్శి కొత్తింఢ్ల సత్యంను వెంటనే అరెస్ట్ చేసి కఠిన చర్యలు తీసుకోవాలని డిబిఎఫ్ రాష్ట్ర కార్యదర్శి దాసరి ఏగొండ స్వామి డిమాండ్ చేశారు. బుధవారం వారు మాట్లాడుతూ జిల్లా వ్యాప్తంగా తన సంపాదనలో సగం నిరుపేద ప్రజలకు, అనాత పిల్లలకు, పేద కుటుంబాలకు నిత్యం సమాజ సేవ చేస్తూ పేదల కన్నీళ్లు తుడుస్తూ అండగా ఉండే సామాజిక సేవకురాలికి బీజేపి నాయకులు ఇచ్చే గౌరవం ఇదేనా...? అని ప్రశ్నించారు. తన వ్యక్తిగత ఫేస్‌బుక్లో తన ఫోటో పెట్టుకుంటే బీజేపి నాయకులు చేసిన వెటకారం ఏంటో అర్ధమవుతుందన్నారు. రాష్ట్రంలో ముగ్గురు ఎమ్మెల్యేలు ఉంటేనే ఇంతటి అరాచకాలు చేస్తే బీజేపి అధికారంలోకి వస్తే మహిళలకు రక్షణ ఉంటుందా అని ప్రశ్నించారు. దేశం కోసం, ధర్మం కోసం అని రోజు మాట్లాడే బీజేపి నాయకులు మహిళలకు ఇచ్చే గౌరవం ఇదేనా అని ఆగ్రహం వ్యక్తం చేశారు. సత్యంపై తగిన చర్యలు తీసుకోవాలని, లేనిపక్షంలో పెద్ద ఎత్తున ఆందోళనలు చేపడుతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో డిబిఎఫ్ రాష్ట్ర నాయకులు మెట్ల శంకర్, ఎండిఎస్ఎస్ జిల్లా అధ్యక్షులు పి. కిరణ్, జిల్లా అధ్యక్షుడు బెజగామ వినయ్‌కుమార్, జిల్లా కార్యదర్శి భీమ్‌శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## కేసీఆర్‌కు యునైటెడ్ క్రిస్టియన్ పాస్టర్స్ ఫెలోషిప్ ఆధ్వర్యంలో మద్దతు



గజ్వేల్, అక్టోబర్ 18, మనం న్యూస్ః గజ్వేల్ నియోజకవర్గంలోని క్రిస్టియన్ భవన్‌లో గజ్వేల్ ఏఎంసి డైరెక్టర్, యునైటెడ్ క్రిస్టియన్ ఫాస్టర్స్ ఫెలోషిప్ చైర్మన్ రూబెన్ ఆధ్వర్యంలో పాస్టర్లందరూ కేసీఆర్‌కు ఏకగ్రీవంగా మద్ధతు తెలుపుతూ ఏకగ్రీవ తీర్మాన కాపీని ఎఫ్‌డిసి చైర్మన్ ప్రతాప్‌రెడ్డికి అందించారు. గజ్వేల్ నియోజకవర్గంలో దాదాపు 200 మంది పాస్టర్లు, 23 వేల క్రిస్టియన్ ఓటర్లు అందరు కలిసి ముక్తకంఠంతో సీఎం కేసీఆర్‌కు సంపూర్ణ మద్ధతు ప్రకటించారన్నారు. రాష్ట్రంలో కేసీఆర్ గంగా జమున తహజీబ్‌ను పాటిస్తూ సబ్బండ వర్గాలకు పెద్దపీట వేస్తున్నారన్నారు. గజ్వేల్ కేసీఆర్ మూడవసారి ఎమ్మెల్యేగా గెలిచి హ్యాట్రిక్ సీఎంగా నిలవడం ఖాయమన్నారు. ఈ సందర్భంగా ఎఫ్‌డిసి చైర్మన్ మాట్లాడుతూ నియోజకవర్గంలో సీఎం కేసీఆర్ లక్ష పై చిలుకు మెజార్టీ అందిస్తామన్నారు. అన్ని హంగులతో గజ్వేల్‌ను అభివృద్ధి చేశారన్నారు. గజ్వేల్ అభివృద్ధికి సీఎం కేసీఆర్, మంత్రి హరీష్‌రావులు ఎప్పటికప్పుడు కృషి చేయడం అభినందనీయమన్నారు. ఈ కార్యక్రంలో నియోజకవర్గ పాస్టర్లు, టియాకోటు క. బాపురెడ్డి, ఎస్, క్రిస్టోఫర్, యం. జయంత్, ఆర్. యెహోను, ఎ.జయరాజు, డేవిడ్, మహిపాల్ స్వామి తదితరులు పాల్గొన్నారు.


## కాంగ్రెస్ పార్టీని అధికారంలోకి తీసుకురావడమే ధ్యేయం

**-గడప గడపకు గ్యారంటీ పథకాల వివరణ**

**-ఎంపిపి రవిందర్ గౌడ్**



జిన్నారం, అక్టోబర్ 18, మనం న్యూస్ః జిన్నారం మండలంలోని లక్ష్మీపతి గూడెం, రాళ్లకత్వ గ్రామంలో కాంగ్రెస్ పార్టీ ఆరు గ్యారంటీ పథకాలు ఇంటింటికి కరపత్రాలు పంపిణీ చేస్తూ వచ్చే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి ఓటు వేసి గెలిపిస్తే రూ.500లకే సిలిండర్, 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్, ఆరోగ్య శ్రీ ద్వారా రూ.5 లక్షల



వరకు ఉచిత వైద్యం అందిస్తామని ప్రజలకు ఎంపిపి రవిందర్ గౌడ్ వివరించారు. కాంగ్రెస్ పార్టీని అధికారంలోకి తీసుకురావడమే తమ ధ్యేయమన్నారు. కాంగ్రెస్ పార్టీతోనే ప్రజా సంక్షేమం సాధ్యమవుతుందన్నారు. ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు శ్రీకాంత్‌రెడ్డి, మండల పార్టీ అధ్యక్షులు వడ్డె కృష్ణ, జనరల్ సెక్రటరీ సత్యనారాయణ, వైస్ ప్రెసిడెంట్ లక్ష్మణ్, ఉప సర్పంచ్‌లు రవి, రమేష్‌తోపాటు తదితరులు పాల్గొన్నారు.

# రైతుల నేస్తం... ఉపాధ్యాయుడు పులి రాజు

## నేడు 'రైతు ఆత్మహత్య గోస' పుస్తక ఆవిష్కరణ

జగదేవ్‌పూర్, అక్టోబర్ 18, మనం న్యూస్ః తెలంగాణ ప్రాంతంలో దాదాపు రెండు దశాబ్ధాల కాలంలో జరిగిన రైతుల ఆత్మహత్యలు, వాటి వెనుక ఉన్న విషాద గాథలకు అక్షర రూపం 'రైతుల ఆత్మహత్య గోస' పుస్తక రూపంలో మన ముందుకు రానుంది. రచయిత పులిరాజు ప్రభుత్వ ఉపాధ్యాయుడిగా పని చేస్తూనే వారి గోస వినే ప్రయత్నం చేశారు. తాను విన్న. తను చూసిన బతుకుల గురించి ఇందులో పొందుపరిచారు. సెలవు రోజులతోపాటు తనకున్న సెలవులను ఇందుకోసమే ఆయన వాడుకున్నారు. రైతు ఆత్మహత్య అని పత్రికల్లో వచ్చే వార్తలను ఊసి వారి కుటుంబాలను కలిసేవారు. ఇరవై ఏళ్లుగా అత్యంత శ్రద్ధతో ఆయన ఈ కార్యాన్ని కొనసాగిస్తున్నారు. ఆత్మహత్య చేసుకో వడానికి గల కారణమేంటనే విషయాన్ని తెలుసుకోవడంతోపాటు ఆ కుటుంబ ఆర్థిక పరిస్థితి పిల్లల చదువులు వంటి అంశాలను తెలుసుకున్నారు. ఈవిషయాలను రికార్డు చేసే సమయంలోనే వారికి భరోసా దక్కేలా పుస్తక ఆవిష్కరణకు తన వంతు చొరవ ఊపారు. ఈ మేరకు నేడు 19వ






తేదీన సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో పుస్తక ఆవిష్కరణ నిర్వహించనున్నట్లు తెలిపారు. సామాజిక విశ్లేషకులు కె. సజయ అధ్యక్షతన ఈ పుస్తకావిష్కరణ ఉంటుందని, ముఖ్య అతిథిగా ఆచార్య కోదండరాం, విశిష్ట అతిథిగా సారంపల్లి మల్లారెడ్డి, ఆత్మీయ అతిథిగా పాకాల శ్రీహరిరావు పాల్గొంటారన్నారు. ఇందులో ఉమా సుధీర్ చేతుల మీదుగా పుస్తకావిష్కరణ జరుగుతుందన్నారు. కావున రైతులు, వ్యవసాయరంగ నిపుణులు, మిత్రులు అధిక సంఖ్యలో హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పులిరాజు కోరారు.



## సీఎం ఇలాఖాలో అసమ్మతి సెగ

**ఒక్కచోట సమావేశమైన సీనియర్ నాయకులు**

**బీజేపి నుండి ఈటల బరిలో నిలిస్తే మద్ధతు ఇస్తామని తీర్మానం**

గజ్వేల్, అక్టోబర్ 18, మనం న్యూస్ః సీఎం కేసీఆర్ సొంత నియోజకవర్గమైన గజ్వేల్ బిఆర్ఎస్ పార్టీలో అసమ్మతి సెగ రాజుకుంది. బిఆర్ఎస్ పార్టీకి చెందిన కొందరు సీనియర్ ముఖ్య నేతలు సుమారు వందమందికి పైగా బుధవారం రోజున ఓ ప్రైవేటు ఫంక్షన్ హాల్‌లో ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేసుకున్నారు. ఈ సందర్భంగా వారికి పార్టీలో సముచిత స్థానం కల్పించడం లేదని, పార్టీలోకి నూతనంగా వచ్చిన వారికి ప్రాధాన్యత నిస్తూ వారిని విస్మరించడం తమను బాధించిందని వారు వాపోయారు. ఈ మేరకు బీజేపి పార్టీకి చెందిన ఈటల రాజేందర్‌కు తమ మద్ధతు పలుకుతామని చిట్టచివరకు తీర్మానించుకున్నారు. గజ్వేల్ నియోజకవర్గంలోని మాజీ జెడ్పిటిసిలు, ఏఎంసి చైర్మన్‌లు, మాజీ మున్సిపల్ చైర్మన్, ఎంపిటిసిలు, సర్పంచ్‌లు, మాజీ సర్పంచ్‌లతోపాటు వివిధ నాయకులు వారికి బిఆర్ఎస్ పార్టీలో ఎదురవుతున్న ఇబ్బందులను బాహాటంగానే విమర్శించారు. ముఖ్యమంత్రి కేసీఆర్‌ను, మంత్రి హరీష్‌రావును కలిసేందుకు ఎన్నోసార్లు ప్రయత్నించినా ఫలితం లేదని, గత ప్రభుత్వాల్లో నాయకులకు విలువ ఉండేదని, కానీ బిఆర్ఎస్ ప్రభుత్వంలో నాయకుల పట్ల అణచివేత ధోరణి వ్యవహరిస్తున్నారని వారు విమర్శించారు. గజ్వేల్‌లో గతంలో తెరాస పార్టీకి పునాదులు వేసి పార్టీ అభివృద్ధి కోసం పాటుపడిన, శక్తివంచన లేకుండా శ్రమించామని, కానీ తమకు అడుగడుగునా అవమానాలే ఎదురవుతున్నాయన్నారు. ఈ మేరకు గజ్వేల్ నుండి బీజేపి తరుపున ఈటల రాజేందర్ పోటీ చేస్తే రాజేందర్‌కు మద్ధతు పలికేందుకు వారు తీర్మానించారు.



## కేసీఆర్‌కు ఆర్ఎంపి, పిఎంపి వైద్యుల మద్ధతు

**ఎఫ్‌డిసి చైర్మన్‌కు ఏకగ్రీవ తీర్మాన పత్రం అందజేత**



గజ్వేల్, అక్టోబర్ 18, మనం న్యూస్ః సీఎం కేసీఆర్‌కు మద్ధతుగా ఆర్ఎంపి, పిఎంపి డాక్టర్లు ఏకగ్రీవ తీర్మానం చేసి జెడ్పిటిసి పంగ మల్లేశం ఆధ్వర్యంలో గజ్వేల్‌లోని వైష్ణవి గార్డెన్లో గజ్వేల్ జెడ్పిటిసి, ఆర్ఎంపి, పిఎంపిల రాష్ట్ర అధ్యక్షులు పంగ మల్లేశం ఆధ్వర్యంలో ఆర్ఎంపిలు, పిఎంపిలు, వైద్యులు, కెమిస్ట్, డ్రగిస్ట్, ఎల్‌టిలు సీఎం కేసీఆర్‌కు మద్ధతు తెలుపుతూ లక్ష మెజార్టీ ఇచ్చే విధంగా కష్టపడుతామని తెలుపుతూ ఏకగ్రీవ తీర్మానం చేసిన కాపీని ఎఫ్డిసి చైర్మన్ ప్రతాప్‌రెడ్డి, ఎమ్మెల్సీ యాదవరెడ్డికి బుధవారం అందజేశారు. నియోజకవర్గ ఆర్ఎంపి, పిఎంపి గ్రామీణ వైద్యులతోపాటు ఇతరులకు గ్రామీణ వైద్యులుగా సర్టిఫికేట్ ఇవ్వాలని, ఈ విషయాన్ని ముఖ్యమంత్రి దృష్టికి తీసుకుపోవాలని కోరుకున్నారు. రాష్ట్రాన్ని వైద్య రంగంలో దేశంలోనే అగ్రగామిగా నిలిపారన్నారు. ప్రతి జిల్లాకు మినీ గాంధీ ఆసుపత్రి నిర్మాణం చేపట్టి అధునాతన వసతులతో ప్రజలకు మెరుగన వైద్యసేవలు అందించడం అభినందనీయమన్నారు. అంతేకాకుండా గ్రామాల్లో బస్తీ దవాఖానాలు, ప్రాతమిక ఆరోగ్య కేంద్రాలు ఏర్పాటు చేసి ప్రజల ఆరోగ్యానికి అన్ని రకాల చర్యలు సీఎం కేసీఆర్ తీసుకుంటున్నారన్నారు. ఈ కార్యక్రమంలో గజ్వేల్ మున్సిపల్ చైర్మన్ రాజమౌళి, ఏఎంసి చైర్మన్ శ్రీనివాస్, ఆత్మ కమిటీ చైర్మన్ ఊడెం కృష్ణారెడ్డి, కౌన్సిలర్ గోపాల్‌రెడ్డి, పట్టణ అధ్యక్షులు నవాజ్ మీరాతోపాటు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా ఉజ్వల జూనియర్ కళాశాలలో ఫ్రెషర్స్ పార్టీ



సదాశివపేట, అక్టోబర్ 18, మనం న్యూస్ః సదాశివపేట పట్టణంలోని ఉజ్వల జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ కూచి శ్రీనివాస్ అధ్యక్షతన స్థానిక బాలాజీ గార్డెన్స్‌లో ఫ్రెషర్స్ పార్టీ ఉల్లాసంగా ఉత్సాహంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు చేసిన పలు సాంస్కృతిక కార్యక్రమాలు అందరినీ ఆకట్టుకున్నాయి. ఈ సందర్భంగా కళాశాల యాజమాన్యం 2022-23 ఇంటర్ ఫలితాల టాపర్లకు సిల్వర్ మెడల్, మెమెంటోలతో సత్కరించారు. ఆట పాటలతో విద్యార్థులు సందడి చేశారు. ఈ సందర్భంగా ప్రిన్సిపల్ శ్రీనివాస్ మాట్లాడుతూ విద్యార్థులకు ఇంటర్మీడియట్ అనేది వారి భవిష్యత్తును నిర్ణయించే స్థాయి అన్నారు. రెండు సంవత్సరాలు చాలా కీలకమనీ, ఈ రెండేళ్లు చక్కగా చదివినట్లయితే ఉన్నత శిఖరాలు అందుకోగలరన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల కరస్పాండెంట్ పోలా వెంకటేశం, వైస్ ప్రిన్సిపల్ రఘువర్ధన్‌రెడ్డి, డైరెక్టర్లు అమరేందర్‌రెడ్డి, ముద్దా నాగనాథ్, లెక్చరర్లు సునీత, నరేష్, వరలక్ష్మి, చంద్రశేఖర్, ప్రియాంక, ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

# బిడ్డా వెనుకడుగు వేయకు

### -నీలంను అక్కున చేర్చుకుంటున్న ప్రజానీకం
### -నీలం మధుకు భరోసానిస్తున్న ప్రజలు



గుమ్మడిదల, అక్టోబర్ 18, మనం న్యూస్ః సబ్బండ వర్గాల ప్రజల ఆత్మగౌరవ పోరాట నినాదంతో మీ ఇంటి బిడ్డ మీ కుటుంబంలో సభ్యునిగా నీలం మధు నిర్వహిస్తున్న పాదయాత్రకు ప్రజల నుండి విశేష స్పందన లభిస్తుంది. గడపగడపకు వెళ్లి తనకు జరిగిన అన్యాయాన్ని వివరిస్తూ నీలం మధు ప్రజల మద్ధతు కోరుతున్నారు. కానుకుంట గ్రామంలో టీ స్టాల్ వద్ద టీ తాగుతూ ప్రజలతో చిట్‌చాట్ నిర్వహిస్తూ ప్రజల సమస్యలను స్వయంగా అడిగి తెలుసుకున్నారు. కుమ్మరి సోదరుల వద్ద కుండలు చేస్తూ వారి సమస్యలు అడిగారు. రాజకీయ ప్రయాణంలో తాను చేసిన స్వచ్ఛంద కార్యక్రమాలతోపాటు ఆత్మగౌరవం కోసం చేస్తున్న పోరాటాన్ని తాను ఎమ్మెల్యేగా గెలిస్తే చేయబోయే సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలను ఇంటింటికి వివరించారు. జీవితంలో ఎన్నో కష్టాలను ఓర్చి అంచెలంచెలుగా ఎదుగుతూ అనేక సేవా కార్యక్రమాలు నిర్వహించి కష్టంలో తమకు అండగా నిలిచిన నీలం మధుముదిరాజ్‌కే మా మద్ధతు అని స్పష్టం చేస్తున్నారు. ఆత్మ గౌరవ నినాదంతో ముందడుగు వేస్తున్న నీలం మధు వెనుకడుగు వేయవద్దని, తామంతా వెంట నిలబడి గెలిపిస్తామన్నారు. తను నమ్ముకున్న పార్టీ తనను మోసం చేసినా తాను అండగా నిలబడి సహాయం చేసిన ప్రజలు మాత్రం తన వైపు నిలబడడం గర్వంగా ఉందన్నారు. ఒక్కసారి ఓటు వేసి గెలిపించి ఎమ్మెల్యేగా అవకాశం ఇవ్వాలని కోరారు. ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, కుల సంఘాలు తదితరులు పాల్గొన్నారు.







# హస్తంతో దోస్తీ

### మాజీ ఎమ్మెల్యే తనయుడి నివాసంలో
### కాట దంపతుల సమావేశం



పటాన్‌చెరు, అక్టోబర్ 18, మనం న్యూస్ః పటాన్‌చెరు పట్టణంలో మాజీ ఎమ్మెల్యే నరసింహారెడ్డి తనయుడు మనోహర్‌రెడ్డిని వారి నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసి ప్రజలకు సంక్షేమాన్ని అందించే కాంగ్రెస్ పార్టీ ఆరు గ్యారంటీ కార్డులను కాట శ్రీనివాస్ గౌడ్, ఆయన సతీమణి, జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు కాట సుధా శ్రీనివాస్ గౌడ్ ఆవిష్కరించారు. అనంతరం వారు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ పేద ప్రజల పార్టీ అని, కాంగ్రెస్ ప్రభుత్వం పేద ప్రజలకు భూములు, ఇండ్లు ఇస్తే నేడు బిఆర్ఎస్ పేదల భూములు లాక్కుంటూ వారిని మరింత పేదలుగా మారుసుతదన్నారు. కావున ప్రజలు ఈసారి కేసీఆర్‌ను గద్దె దించడం ఖాయమన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పోరేటర్ సపాన దేవ్, బ్లాక్ కాంగ్రెస్ ప్రెసిడెంట్ శ్రీకాంత్‌రెడ్డి, మండల అధ్యక్షులు సుధాకర్ గౌడ్, వడ్డె కృష్ణ, టౌన్ ప్రెసిడెంట్ నరసింహారెడ్డి, ఎంపిటిసిలు నరేందర్‌రెడ్డి, గోపాల్, సర్పంచ్ పెంటయ్య, మాజీ సర్పంచ్ సంజీవరెడ్డితోపాటు తదితరులు పాల్గొన్నారు.

## పటాన్‌చెరులో నూతన కాంగ్రెస్ కార్యాలయం ప్రారంభం

### ప్రత్యేక పూజల్లో పాల్గొన్న కాట దంపతులు



పటాన్‌చెరు, అక్టోబర్ 18, మనం న్యూస్ః పటాన్‌చెరు పట్టణంలో మహంకాళి అమ్మవారి దేవాలయంలో కాంగ్రెస్ పట్టణ అధ్యక్షులు నరసింహారెడ్డి ప్రత్యేక పూజలు నిర్వహించి పార్టీ కార్యాలయాన్ని ప్రారంభించారు. అనంతరం చిన్న తరహా పరిశ్రమ అధ్యక్షులు నర్సింగరావు నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసి కాటా దంపతులు, మాజీ ఎమ్మెల్యే సత్యనారాయణ, మాజీ జెడ్పిటిసి జైపాల్ ముదిరాజ్, మాజీ ఎంపిపి మగ్దుమ్, మాజీ ఎంపిటిసి బల్వంతరెడ్డి తదితరులు కలిశారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పోరేటర్ సపాన దేవ్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు శ్రీకాంత్‌రెడ్డి, మండల అధ్యక్షులు సుధాకర్ గౌడ్, వడ్డెకృష్ణ, టౌన్ ప్రెసిడెంట్ నరసింహారెడ్డి, ఎంపిటిసిలు తదితరులు పాల్గొన్నారు.



## తరతరాల కుటుంబ నేపథ్యాన్ని కొనసాగిస్తాం

### -ఎండిర్, మాదిరి పృథ్వీరాజ్



పటాన్‌చెరు, అక్టోబర్ 18, మనం న్యూస్ః పటాన్‌చెరులో ఎంతో హుందా కుటుంబంలో జన్మించి ఉస్మాని యూనివర్సిటీలో ఎంబిబిఎస్ పూర్తి చేసి అప్రెంటిస్ కోసం పటాన్‌చెరు ఆసుపత్రిలో సేవలందించడానికి వచ్చిన పటాన్‌చెరు మాజీ జెడ్పిటిసి జైపాల్ మనుమడు ప్రవీణ్, అడ్వకేట్ కుమారుడు డా. శివసాయిరామరాజును పృథ్వీరాజ్ కలిసి సన్మానించారు. పటాన్‌చెరులో జన్మించి ఎంతో గౌరవం ఉన్న డాక్టర్ వృత్తిని చేపట్టినందుకు తరతరాల నుండి సేవలందిస్తున్న మా కుటుంబ సేవలను కొనసాగిస్తామన్నారు. శివరామరాజు అన్ని రకాలుగా విజయం సాధించాలని కోరుకుంటున్నామన్నారు. ఈ కార్యక్రమంలో ఏరియా ఆసుపత్రి సూపరిండెంట్ డా. వసుంధర, ఎండీర్ ఫౌండేషన్ మధు, రాజశేఖర్, విక్రం, వీరేష్, కాశి తదితరులు పాల్గొన్నారు.



# కలెక్టరేట్‌లో మీడియా సెంటర్ ఏర్పాటు

సిద్దిపేట, అక్టోబర్ 18, మనం న్యూస్ ప్రతినిధిః శాసనసభ ఎన్నికల ప్రక్రియ సమాచారాన్ని ప్రతి రోజు ప్రింట్, ఎలక్ట్రానిక్ మీడియా ప్రతినిధులకు అందించేందుకు జిల్లా కలెక్టరేట్ కార్యాలయంలో మీడియా సెంటర్‌ను ఏర్పాటు చేసినట్లు జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ ప్రశాంత్ జె పాటిల్ అన్నారు. బుధవారం రోజున కలెక్టరేట్ సముదాయంలో మీడియా సెంటర్‌ను జిల్లా అదనపు కలెక్టర్లు గరిమా అగ్రవాల్, శ్రీనివాస్‌రెడ్డిలతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎన్నికల సంఘం నిబంధనల మేరకు మీడియాకు రోజువారీగా ఎన్నికల సమాచారం అందించేందుకు కలెక్టర్ కార్యాలయంలో మీడియా సెంటర్ ఏర్పాటు చేయడం జరిగందన్నారు. కేబుల్, సాటిలైట్ ఛానళ్లలో వచ్చే ఎన్నికల వార్తలను రికార్డ్ చేయడానికి, ఎన్నికల వార్తలను వీక్షించడానికి టివిలను ఏర్పాటు చేసినట్లు ఎతలిపారు. ఎన్నికల వివరాలు అందించేందుకు ప్రత్యేకంగా కంప్యూటర్లు ఏర్పాటు చేశామని, ఎన్నికల నామినేషన్ సందర్భంగా జిల్లాలోని నాలుగు నియోజకవర్గాల్లో ప్రతి రోజు వేసిన నామినేషన్‌లు, అభ్యర్థుల అఫిడవిట్ వివరాలు మీడియా సెంటర్‌లో అందుబాటులో ఉంటాయన్నారు. మీడియా ప్రతినిధులకు ప్రత్యేక ఐడి కార్డులను ఇవ్వడం జరుగుతుందన్నారు. వివిధ మాధ్యమాల్లో వచ్చే పెయిడ్ న్యూస్‌లను పరిశీలించేందుకు ముందస్తుగా అనుమతులు మంజూరు చేసేందుకు మీడియా సెంటర్‌లో మీడియా సర్టిఫికేషన్ అండ్ మానిటరింగ్ కమిటీని ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో డిపిఆర్ఓ, కన్వీనర్, ఎంసిఎంసి బి. రవికుమార్, కలెక్టరేట్ ఏఓ రహమాన్, పిఆర్ఓ డిఈ తిరుపతి నాయక్, ఎన్నికల సూపరిండెంట్ రామేశ్వర్, ఎన్నికల డిటి శ్రీనివాస్, ఎంసిఎంసి సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



## ఎన్నికల కోడ్ ఉల్లంఘించిన సర్పంచ్

**-ప్రభుత్వ భూమిలో హద్దులు కేటాయిస్తూ ప్రలోభాల పర్వం**

**-తహసీల్దార్‌కు గ్రామస్తుల ఫిర్యాదు**



కోహెడ, అక్టోబర్ 18, మనం న్యూస్ః రాష్ట్ర వ్యాప్తంగా ఎన్నికల కోడ్ అమలులో ఉండడంతో ఎలాంటి ప్రభుత్వపరమైన ప్రజాహిత కార్యకలాపాలు నిర్వహించడం చట్టవిరుద్ధమైనప్పటికీ ఇవేమీ ఖాతరు చేయకుండా బిఆర్ఎస్ పార్టీకి చెందిన ఓ గ్రామ సర్పంచ్ ఎన్నికల నిబంధనలు ఉల్లంఘించాడని సదరు గ్రామస్తులు తహసీల్దార్‌కు ఫిర్యాదు చేశారు. కోహెడ మండల పరిధిలోని శ్రీరాములపల్లి గ్రామంలోని 129 సర్వే నెంబర్‌లో గత 30 సంవత్సరాల క్రితం 2 ఎకరాల 20 గుంటల భూమిని నాటిప్రభుత్వం ఇల్లు లేని వారికి క్వార్టర్స్ కింద మంజూరు చేసినప్పటికీ ఒక్క ఇల్లు మినహా మిగిలిన ఖాళీ స్థలంలో రైతులు ఐకేపి సెంటర్‌గా గత ఐదారు సంవత్సరాలుగా వినియోగిస్తున్నారు. ఈ క్రమంలో గ్రామ సర్పంచ్‌గా ఎన్నికై 57 నెలలు గడుస్తున్నా ఏనాడూ గ్రామాభివృద్ధి, ప్రజా సంక్షేమం ఊసెత్తని సర్పంచ్ నేడ ఎన్నికల కోడ్ అమలులో ఉన్నప్పటికీ ఎన్నికల కోడ్‌ను లెక్క చేయకుండా ప్రభుత్వం క్వార్టర్స్ కింద మంజూరు చేసిన భూమిలో కొలతలు వేస్తూ హద్దులు పెడుతూ ఓటర్లను మభ్యపెడుతున్నారని పలువురు గ్రామస్తులు ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ మేరకు సర్పంచ్ వ్యవహారంపై ఎన్నికల కమీషన్‌తోపాటు మండల మెజిస్ట్రేట్ తహసీల్దార్‌కు ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా వారు విషయమై విచారణ జరిపి అర్హులైన వారికి ఎన్నికల అనంతరం ప్రభుత్వ నిబంధనల మేరకు ఇవ్వాలని కోరారు. ప్రస్తుతం హడావిడిగా బిఆర్ఎస్ సర్పంచ్ ఓట్ల కోసం హద్దులు పెట్టాడని, వాటిని తక్షణమే తొలగించాలని తహసీల్దార్‌ను కోరారు. ఈ కార్యక్రమంలో గ్రామ ఉప సర్పంచ్ ఎడుమల తిరుపతిరెడ్డి, వార్డు మెంబర్, ఏఎంసి డైరెక్టర్ చిగురు వెంకట్‌రెడ్డి, వార్డు మెంబర్ జాలిగం రమేష్, ఎడుమల రమ్యరాజు, గ్రామస్తులు మ్యాకల రఘుపతిరెడ్డి, కరెడ్ల పరమేశ్వర్‌రెడ్డి, చిగురు వెంకట్‌రెడ్డి, చల్ల భూపాల్‌రెడ్డి, ఉప్పరపల్లి లచ్చారాం, గడ్డం రాజిరెడ్డి, చెప్యాల వెంకటి, మల్యాల శ్రీనివాస్‌రెడ్డి, మల్యాల తిరుపతి రెడ్డి, గడ్డం వేణుగోపాల్‌రెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి,ఎసిరెడ్డి శ్రీకాంత్‌రెడ్డి, గొర్ల సాయికిరణ్, చల్లా తిరుపతిరెడ్డి, గడ్డం అశోక్‌రెడ్డి, గడ్డం రాజిరెడ్డి, మ్యాకల రేవన్‌రెడ్డి, చిగురు రాజిరెడ్డి, కొమ్మిడి సురేందర్‌రెడ్డి, చెప్యాల సారయ్య, చిగురు వెంకట్‌రెడ్డి, ఏసిరెడ్డి శ్రీనివాస్‌రెడ్డి, గొట్టం రాజిరెడ్డి, గడ్డం సంజీవరెడ్డి తదితరులు ఉన్నారు.

## ఐదవ రోజు సాగిన బతుకమ్మ సంబరాలు







సిద్దిపేట రూరల్, అక్టోబర్ 18, మనం న్యూస్ః తొమ్మిది రోజుల పాటు సాగనున్న బతుకమ్మ సంబరాలు బుధవారం ఐదవ రోజుకు చేరుకున్నాయి. ఐదవ రోజున అట్ల బతుకమ్మ సందర్భంగా మహిళలు పెద్ద ఎత్తున వివిధ రకాల పూవులతో రంగురంగులతో కూడిన బతుకమ్మలను తయారు చేసి ప్రధాన కూడళ్లలో ఏర్పాటు చేసి బతుకమ్మ పాటలు పాడుతూ ఆటలు ఆడారు. సిద్దిపేట పట్టణ వైశ్య భవన్‌లో వి6 ఆధ్వర్యంలో చేపట్టిన బతుకమ్మ సంబరాల్లో మున్సిపల్ ఛైర్‌పర్సన్ మంజుల రాజనర్సు హాజరై మహిళలతో కలిసి ఆడిపాడారు. అనంతరం బతుకమ్మలను చెరువులో నిమజ్జనం చేశారు.

## భారీ మెజార్టీతో విజయఢంకా మోగించనున్న చింతా ప్రభాకర్

**-సొసైటీ వైస్ ఛైర్మన్ పాండు నాయక్**

సదాశివపేట, అక్టోబర్ 18, మనం న్యూస్ః రాబోయే 2023 ఎన్నికల్లో భారీ మెజార్టీతో చింతా ప్రభాకర్ విజయ ఢంకా మోగిస్తాడని సొసైటీ వైస్ ఛైర్మన్ పాండు నాయక్ అన్నారు. సొసైటీ వైస్ ఛైర్మన్ పాండు నాయక్ ఆధ్వర్యంలో చింతా ప్రభాకర్ భారీ మెజార్టీతో గెలవాలని గత శుక్రవారం పాదయాత్ర ప్రారంభించారు. మరో నాలుగు రోజుల్లో తుల్జాపూర్‌లోని అమ్మవారి ఆలయం వరకు పాదయాత్ర ముగుస్తుందని పాండు నాయక్ తెలిపారు. ఈ సందర్భంగా కౌన్సిలర్ , సొసైటీ ఛైర్మన్ పాండు నాయక్ మాట్లాడుతూ నిరంతరం ప్రజల్లో ఉండి ప్రజాసేవే తన ఊపిరిగా భావించే వ్యక్తి చింత ప్రభాకర్ అన్నారు. నియోజకవర్గ అభివృద్ధి చెందాలంటే సమస్యలు తీరాలన్నా చింతా ప్రభాకర్‌తోనే సాధ్యమవుతుందన్నారు. రోజుకు 40 నుండి 50 కి.మీ.ల పాదయాత్ర కొనసాగిస్తున్నామన్నారు. మరో నాలుగు రోజుల్లో తుల్జాపూర్



అమ్మవారి దగ్గరికి చేరుకొని దర్శనం మొక్కులు తీర్చుకుంటామన్నారు. తుల్జాపూర అమ్మవారి ఆశీస్సులతో చింతా ప్రభాకర్ విజయ ఢంకా మోగించడం తథ్యమన్నారు. ఈ సందర్భంగా పార్టీ ప్రధాన కార్యదర్శి ఆరిఫొద్దీన్ రూ.10 వేలు అందజేసి వాటర్ బాటిళ్లను అందించారు.